పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి: జిల్లా మలేరియా అధికారి

విశాలాంధ్ర - పొదలకూరు పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నెల్లూరు జిల్లా పొదలకూరు పంచాయతీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు ఆమె స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం మాట్లాడుతూ, పోలియో వంటి వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని సూచించారు.ప్రభుత్వం పోలియో నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఇందుకోసం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామగ్రామాన తిరుగుతూ అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా వైద్య సిబ్బందికి సహకరించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి భాగస్వాములవ్వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల వైద్యాధికారులు నరసింహారావు, కిరణ్ రిషిత, శ్రీ కావ్య, స్రవంతి, సబ్ యూనిట్ అధికారి ఆంజనేయ వర్మ, ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్‌తో పాటు పలువురు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

పోలియో చుక్కలతో అంగ వైకల్యానికి చెక్ పెడదాం :ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : పోలియో సోకితే పిల్లలు జీవితాంతం అంగవైకల్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.పోలియో దినోత్సవం సందర్భంగా ఆమె బుచ్చిరెడ్డి పాళెం మండలం దామరమడుగు గ్రామంలో ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా రెండు పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయన్నారు.ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా బిడ్డలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.మీ మీ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంతో పాటు ఇరుగు పొరుగున ఉన్న ఐదేళ్లలోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని సూచించారు.మళ్ళీ వేయిద్దాంలే .. గతంలోవేయించాం కదా.నిర్లక్ష్యం చిన్నారుల పాలిట శాపం కాకూడదన్నారు.రెండు పోలియో చుక్కలతో వైకల్యానికి శాశ్వత చెక్ పెట్టాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపిలుపునిచ్చారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కండి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్.(ఏఐటీయూసీ) నెల్లూరు జిల్లా కార్యదర్శి పూనమల్లి కృష్ణ అధ్యక్షతన కామ్రేడ్ రామకోటయ్య భవన్ లో మీటర్ రీడర్స్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగినది.పై సమావేశానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పెనుమల్లి శంకర్ కిషోర్, ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు లాగుడు రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ శివారెడ్డి, కోశాధికారి రమేష్ బాబు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బొద్దుకూరు నవీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. పై సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ శివారెడ్డి మాట్లాడుతూ మీటర్ రీడర్స్ తో పని లేకుండా స్మార్ట్ మీటర్ ఇంటింటా బిగిస్తూ మీటర్ రీడర్ ఉపాధి కోల్పోయే పరిస్థితి తీసుకొస్తున్న యాజమాన్య వ్యవహారాన్ని ఖండించారు. పీస్ రేటు విధానాన్ని రద్దుచేసి కనీస వేతనం అమలు చేసి సంస్థలోనే ప్రత్యాయన మార్గం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గా కలిశెట్టి సాయిరాంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ కిషోర్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ గతంలో మీటర్ రీడర్స్ స్థానిక సమస్యలపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులని కలిసి సమస్యల పరిష్కారా దిశగా చర్చించడం జరిగింది. భవిష్యత్తులో మీరు జరిపే ప్రత్యక్ష పోరాటాలకు మా మద్దతు ఉంటుందని తెలియజేశారు.ఈకార్యక్రమంలోజిల్లా మీటర్ రీడర్ కార్మికులు పాల్గొన్నారు

అబాకస్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన గాయత్రి స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర - పొదలకూరు నెల్లూరులో ఆదివారం జరిగిన జోనల్ లెవెల్ అబాకస్ పోటీల్లో జూనియర్స్ విభాగం లో పొదలకూరు పట్టణంలోని శ్రీ గాయత్రి స్కూల్ విద్యార్థి ప్రథమ స్థానం సాధించాడు. ఈ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న బి.భాను ప్రకాష్ ఈ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. విశ్వం ఎడ్యు టెక్ వారు నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ స్కూల్స్ నుండి 600 మంది చిన్నారులు పాల్గొన్నారు. కాగా భాను ప్రకాష్ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచి కప్ తో పాటు సర్టిఫికెట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవలే తమ స్కూల్ విద్యార్థి మార్షల్ ఆర్ట్స్ లో రాష్ట్ర స్థాయిలో రాణించగా, ఇప్పుడు అబాకస్ జోనల్ లెవల్ పోటీల్లో మా స్కూల్ చిన్నారి ఫస్ట్ రావడం గర్వంగా ఉందన్నారు. తమ స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు, ఆటపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారన్నారు. అనంతరం భాను ప్రకాష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఉపాధ్యాయులు, విశ్వం ఎడ్యు టెక్ సిబ్బంది పాల్గొన్నారు.

భూమి పూజ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణం 12వ వార్డు నందు గల కోదండ రామస్వామి దేవాలయం నందు ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్ర ఆనం రామనారాయణరెడ్డి ఇటీవల మంజూరు చేసినటువంటి టైల్స్, రేకుల షెడ్డు వంటి చిన్న చిన్న కార్యక్రమాల దృష్ట్యా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసినారు. ఈ మంజూరు చేసిన కార్యక్రమంలో భాగంగానే టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రా రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 12 వ వార్డు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమం చేస్తున్నందుకు ఆనం రామనారాయణ రెడ్డి కి మేము ఎంతో రుణపడి ఉంటామని తెలియజేస్తూ ఆయన పట్ల హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, టిడిపి టౌన్ కార్య నిర్వాహణ కార్యదర్శి ఉసిరిపాటి బాలకొండయ్య, 12వ వార్డు అధ్యక్షులు గొర్రిపర్తి నాగభూషణమ్మ,టిడిపి సీనియర్ నాయకులు పేమల కృష్ణయ్య, టిడిపి యూనిట్ ఇన్చార్జ్ తాటిపర్తి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపిన బుర్రా

విశాలాంధ్ర -ఉలవపాడు : జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రమైన ఉలవపాడు లోని రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త బుర్ర మధుసూదన్ యాదవ్ పాల్గొని తొలత స్టేట్ బ్యాంకు నుండి భారీ ర్యాలీగా తరలివచ్చి రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పూలమాలలతో నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన కేసును కట్ చేసి కార్యకర్తల్లో ఆనందాన్ని నింపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులు పార్టీకి ఉన్నాయి కాబట్టి కార్యకర్తలు ఎవరు అధైర్పడకుండా రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి పూర్వం సంతరించుకోవాలని తెలుపుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మహిళలకు చీరలు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసి స్వయంగా ఆయనే దగ్గరుండి వడ్డించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు కార్యకర్తలు మరియు రాజశేఖర్ రెడ్డి కుటుంబ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

జగన్ జన్మదిన సందర్బంగా రక్త దానం

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : కోవూరు నియోజకవర్గం, బుచ్చిరెడ్డిపాళెం మండలం, సాల్మాన్ పురం గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి ఆధ్వర్యంలో వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొనారు అనంతరం కేక్‌ను కట్ చేసి అన్నదానం కార్యక్రమం ప్రారంభించి మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రివైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలోనల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి ,వీరి చలపతిరావు ,కొండూరు అనిల్ బాబు ,బుచ్చి రూరల్ వైసిపి అధ్యక్షులు చెర్లో సతీష్ రెడ్డి బుచ్చి టౌన్ అధ్యక్షులు షేక్ రాహుల్ మరియు బుచ్చి నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు మరియు రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ స్థాయి పదవుల్లో ఉన్న వైసిపి నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు,కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని బస్టాండ్ లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని కమిషనర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్,టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, ప్రతి ఒక్క తల్లి తండ్రులు 0-5 సంవత్సరాలలోపు చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని వారు ఆత్మకూరు పట్టణ ప్రజలను కోరారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం నెల్లూరు పాలెం సెంటర్, అర్బన్ హాస్పిటల్ వంటి ప్రాంతాల కార్యక్రమంలో కమిషనర్ గంగా ప్రసాద్ పాల్గొని అందరూ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ గంగా ప్రసాద్, టౌన్ అధ్యక్షులు తుమ్మల చంద్రా రెడ్డి, కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం సిపిఐ రాష్ట్ర కార్యదర్శిని కలిసిన రెవిన్యూ ఉద్యోగులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరం సంతపేటలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం యూ.డబ్ల్యు.జి. ఈ.ఏ(236/24) నాయకులు, తమ సమస్యలతో కూడిన వినతిపత్రంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్యని కలిసి, ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి తక్షణ పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా జి. ఈశ్వరయ్య మాట్లాడుతూ, గ్రామ-వార్డు సచివాలయ ఉద్యోగులు దీర్ఘకాలంగా అనేక సమస్యలతోశతమతమవుతున్నారని తెలిపారు. ఉద్యోగుల సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రికి లేఖ రూపంలో తెలియజేస్తానని,అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులతో కలిసి సమస్యలు పరిష్కారం అయ్యేవరకుసిపిఐఉద్యమాత్మకంగా పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.సచివాలయ ఉద్యోగులకు రావాల్సిన రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు.జి.ఎస్. డబ్ల్యు. ఎస్ ఉద్యోగుల ప్రొబేషన్ డిక్లరేషన్ ప్రక్రియ 9 నెలలు ఆలస్యంగా జరిగినందున, ఆ కాలానికి సంబంధించిన అరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.అన్ని డిజిగ్నేషన్లకు సంబంధించి ప్రమోషన్లపై స్పష్టమైన సర్క్యులర్ జారీ చేయాలని,సంక్షేమ విద్యా సహాయకులకు, వారు పనిచేస్తున్న అన్ని శాఖలలో, వారి అర్హతల ఆధారంగా ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని,ఉద్యోగులందరికీ ఒకే విధమైన అటెండెన్స్ యాప్ అమలు చేసి, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఫేసియల్ రికగ్నిషన్ యాప్‌లో హాజరు నమోదు చేసే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. అనవసర సర్వేలు, ఓటీపీలు, ఈ -కె వై సి పేరుతో ఉద్యోగులను ఇబ్బంది పెట్టడాన్ని వెంటనే నిలిపివేయాలని,ఇంకా విడుదల కాని శాఖల్లో సీనియార్టీ లిస్టులు వెంటనే విడుదల చేయాలని,ట్రాన్స్ఫర్ల విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేసి, ఇష్టానుసారంగా జరుగుతున్న బదిలీలకు చెక్ పెట్టాలని,ప్రభుత్వ సర్వేలను సొంత మొబైల్లలో నిర్వహించడం వల్ల ఎదురవుతున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని, సచివాలయ సిబ్బందికి అధికారిక మొబైల్, సిమ్ కార్డులుఅందించాలని,బలవంతపు బి.ఎల్.ఓ డ్యూటీల నుంచి సచివాలయ ఉద్యోగులకు విముక్తి కల్పించాలని,వాలంటరీగా బి.ఎల్.ఓ విధులు నిర్వహించే ఉద్యోగుల విషయంలో ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే చిన్న పిల్లలు ఉన్న తల్లులకు, అలాగే వ్యక్తిగత కారణాలతో ఇబ్బందిగా ఫీల్ అవుతున్న సచివాలయ ఉద్యోగులకు బి.ఎల్.ఓ డ్యూటీల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ వెల్ఫేర్ జి.ఎస్.డబ్ల్యు.ఎస్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జుల రాజ్యలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి సైదా హాఫీజ, అలాగే సురేష్, షాహినా, శ్రీనివాసులు, మనీషా, గౌరీ శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర- కందుకూరు : పల్స్ పోలియో సందర్భంగా కందుకూరు పట్టణంలోని జనార్ధన కాలనీ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. చిన్నారులకు ఆయన స్వయంగా పోలియో చుక్కలు వేశారు. అప్పుడే పుట్టిన చిన్నారుల దగ్గర నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే కోరారు. తల్లిదండ్రులు మరచిపోకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజం కోసం సహకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు కూడా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అంతకుముందు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిహెచ్ఓ రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు డాక్టర్ బ్యూ గ్రేస్, డాక్టర్ స్టెల్లా కారుణ్య, పీహెచ్ఎన్ ఐ పద్మావతి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, వార్డు అధ్యక్షులు షేక్ నాగూర్, పొడపాటి మాధవ, మూడో వార్డు అధ్యక్షులు పువ్వాడి కోటయ్య, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, పొడపాటి మాధవ గుర్రం మధు, ముచ్చు వేణు, పులి నాగరాజు, , షేక్ కాలేషా, యర్రా మసలయ్య, , మేడ మల్లికార్జున, , గుమ్మ శివ, పట్టణంలోని అన్ని వార్డు అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

పోలియో చుక్కలు జీవితాంతం రక్షణ: సూపర్వైజర్లు

విశాలాంధ్ర -మనుబోలు: రెండు పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయని శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ లు తెలిపారు. మనుబోలు మండలంలోని మనుబోలు(2) మనుబోలు (హెచ్ డబ్ల్యు) జట్ల కొండూరు, కొమ్మల పూడి, అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ ఆదినారాయణమ్మ, మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి దండ్రులు 0 నుండి 5 సంవత్సరాలకు చిన్నారులకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు: విజయ, నిర్మల, సీతారావమ్మ, సుబ్బరావమ్మ ఏఎన్ఎంలు సుహాసిని, రమణమ్మ ,ఆశా వర్కర్లు కామేశ్వరి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ జోనల్ స్థాయిలో వావిళ్ళ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విడవలూరు నెల్లూరు జిల్లా జోనల్ స్థాయిలో జరిగిన వేదిక్ మేన్స్ అబాకస్ పోటీలలో విడవులూరు మండలం వావిళ్ళ ప్రగతి ఇంఎమ్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు అంతేకాకుండా రాష్ట్రస్థాయి కూడా అర్హత సాధించారు సుకుమార్ స్టార్ లెవెల్ మూడు జె రుషిక జూనియర్ మూడు శరణ్య శ్రీ సీనియర్ లెవెల్ 3 కె జగదీష్ సీనియర్ మూడు సాధించారు అలాగే ఈనెల 14వ తేదీ న కోవు నియోజ కవర్గ స్థాయిలో జరిగిన ప్రైవేట్ పాఠశాలల ఆటల పోటీలలో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు సిహెచ్ నందిని షాట్ పుట్ టి వెంకట తనూజ లాంగ్ జంప్ ఎన్ అఖిల్ లలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారు

పోలియో రహిత సమాజమే లక్ష్యం

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు తోటపల్లి గూడూరు మండలంలో డిసెంబర్ 21 పోలియో రహిత సమాజమే లక్ష్యంగా,ప్రభుత్వం పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా తోటపల్లి గూడూరు సచివాలయంలో మండల ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర పాల్గొన్నారు. పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు.సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,తోటపల్లి గూడూరు గ్రామ పంచాయతీలో విజయవంతంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మన్యం మధుసూదన్, స్థానిక టిడిపినాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

నేడు నిరసన ర్యాలీ: జడ్పీటీసీ

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా, కలువాయి మండలం నెల్లూరు జిల్లాలోనే కొనసాగాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు జడ్పీటీసీ సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. కలువాయి మండలం నెల్లూరు జిల్లాలోనే కొనసాగాలనే డిమాండ్‌తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి,నెల్లూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తి, ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 9 గంటలకు డాక్టర్ గోపాల్ రెడ్డి ఇంటి నుంచి ప్రారంభమై, బస్టాండ్‌లోని కలువాయమ్మ గుడి వరకు కొనసాగుతుందని. అనంతరం అక్కడ కలువాయి మండల ప్రజల గొంతుకగా నిరసన కార్యక్రమం నిర్వహించబడుతుంది. కావున కలువాయి మండలానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అలాగే మండల ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత దంత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ నందు ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో "హేష్విత మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల" కందుకూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన డాక్టర్స్ గౌతమ్ నెప్పల,పాలడుగు దేవి నవ్య లు విద్యార్థులు ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకి ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేశారు.విద్యార్థులకు ఈ దంత పరీక్షలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అవకాశం ఇచ్చిన బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల యాజమాన్య సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,డీన్, ప్రిన్సిపాల్స్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు: డాక్టర్. విజయలక్ష్మి

విశాలాంధ్ర-కలువాయి : నిండు జీవితానికి రెండు చుక్కలని కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు, పి హెచ్ సి పరిధిలోని 0-5 వయసుగల 2228 పిల్లలకు గాను 2155 పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా న్యూక్లియర్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, మండల విస్తరణ అధికారి బాలకోటయ్య, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కలువాయిలో దేవ దేవి హోమం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయిమండల కేంద్రంలో ఆదివారం శ్రీ దేవదేవి హోమంతో గ్రామ దేవత అయిన శ్రీ కలువాయమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో మండల ప్రజలు హోమం లో పాల్గొని నెల్లూరు జిల్లాలోనే కలువాయి ఉండాలంటూ ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు 13 వరోజు దీక్షలో పాల్గొని నెల్లూరు జిల్లా ముద్దు తిరుపతి జిల్లా వద్దు అంటూ నినాదాలతో హోరెత్తించారు. అధిక సంఖ్యలో యువకుల పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. రోజురోజుటికి జేఏసీ తరఫున ఏర్పాటు చేసిన దీక్షలో మద్దతు పెరుగుతూ పోతూ ఉంది. ఇప్పటికైనా పాలకులు మేల్కొని కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలో ఉంచామని తెలిపేంత వరకు ఈ పోరాటం ఆగదని నిర్వాహకులు తెలిపారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మండల కన్వీనర్

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలోని చామదల గ్రామంలో ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు టిడిపి మండల కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత దేశం గా తీర్చిదిద్దాలన్నదే పోలియో చుక్కల కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వాలంటీర్లు పాల్గొన్నారు. జలదంకి లో సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, నిమ్మలపల్లి రామచైతన్య,చోడవరం గ్రామంలో జలదంకి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి జాజుల శివరామయ్య తదితరులు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజలు జాగ్రత్తలు పాటించాలి: సిఐ

విశాలాంధ్ర-మనుబోలు : పండుగలల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆదివారం పొదలకూరు సర్కిల్ సిఐ శివరామకృష్ణ రెడ్డి మనుబోలు పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ వాహనాలను అతివేకంగా నడిపిన తాగి నడిపిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా పండుగలలో పేకాట, కోడిపందాలు వంటివి నిర్వహిస్తే పోలీసులు అదుపులో తీసుకొని షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మనుబోలు ఎస్సై శివ రాకేష్ ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ ముగింపు కార్యక్రమం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతయ్య ఆధ్వర్యంలో నవాబుపేట కాలనీలో గత సోమవారం నుండి జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం లో భాగంగా చివరి రోజు ముగింపు కార్యక్రమనకు ము ఖ్య అతిథిగా ఎస్ పి బి వి డిగ్రీ కాలేజ్ పొద లకూరు ప్రిన్స్ పాల్ కె కోటీశ్వరావు మాట్లాడుతు చదువు తో పాటూ సామాజిక కార్యక్రమాలు చేయడం నేర్చుకోవాలని తెలియజే శారు.ఆదివారం విద్యార్థులు పల్స్ పోలియో కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారని తెలియజే శారు.తరువాత విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ పి ఓ వి. మల్లికార్జున, ఆర్. వసంతరావు,కె. సుమతీ,పిడి సుధీర్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర:-మనుబోలు : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్ర సెక్రెటరీ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, మనుబోలు గ్రామ అధ్యక్షులు ముంగర రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక వైయస్సార్ కూడలి వద్ద రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. అనంతరం భారీ కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన ఇప్పటికీ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఎన్నికల వస్తే కచ్చితంగా జగన్ మోహన్ రెడ్డి గెలిచే తీరుతారన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమం స్టేట్ సెక్రటరీ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ముంగర రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా నాయకులు చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్ , దువ్వూరు సుధాకర్ రెడ్డి, కుడుముల వెంకటరమణ గౌడ్, కోటేశ్వరరావు గౌడ్, ఆవుల తులసీరామ్ యాదవ్, గుంజి రమేష్, తుపాకుల గిరి ,గిదంటి రమణయ్య, నవకోటి, యనమల అంకయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలో ఆదివారం జరిగిన జాతీయ పల్స్ పోలియో కార్యక్ర మం నందు అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరముల లోపు 4674 మంది పిల్లలకు గాను 4496 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి 96% లక్ష్యాన్ని సాధించినట్లు, మిగిలిన పిల్లలకు సోమవారం మరియు మంగళవారలలో సిబ్బం ది ఇళ్ల వద్దకు వెళ్లి పోలియో చుక్క లు వేసి 100% లక్ష్యాన్ని సాధిస్తారని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రమీల రాజకుమారి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాను , డాక్టర్ సూర్య ధర్మేంద్ర, డాక్టర్ సుదర్శన మ్మ , ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలప్రతినిధులు, ప్రజ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేసినట్లు వైద్యాధికారిణి ప్రమిలా రాజకుమారి తెలియజెసారు.

ఇరిగేషన్ శాఖలో సోమిరెడ్డి అవినీతి:కాకాని

విశాలాంధ్ర-ముత్తుకూరు ఇరిగేషన్ శాఖను అడ్డుపెట్టుకొని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అవినీతికి పాల్పడుతున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. శనివారం మండలంలోని నారికేల్లపల్లి పంచాయతీలో నీ వైసిపి నాయకులు కాటంరెడ్డి వసంత్ కుమార్ రెడ్డి అనారోగ్యంతో ఉండడంతో ఆయనను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖలోని అధికారులైన దేశీ నాయక్, గంగాధర్ రెడ్డి లాంటి అవినీతిపరులతో నెల్లూరు ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో విచ్చలవిడిగా అవినీతి జరుగుతోందన్నారు.నెల్లూరు ఇరిగేషన్ కార్యాలయంపై ప్రతినిత్యం వస్తున్న అవినీతి ఆరోపణలపై ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని పలువురు రైతులు, కాంట్రాక్టర్లు కోరుకుంటున్నారన్నారు సోమిరెడ్డి కాంట్రాక్ట్ ల కోసం థర్మల్ విద్యుత్ కేంద్రాల మీద తన అనుచరులతో దాడి చేయిస్తున్నాడన్నారు.పామాయిల్ అసోసియేషన్ ను తన ఆదాయ వనరుగా చేసుకొని, సోమిరెడ్డి దౌర్జన్యాలు చేయడంతో, వ్యాపారస్తులు తమ ట్యాంకర్లను అమ్ముకుంటున్నారు అని తెలిపారు అని తెలిపారు. ట్రక్కుకు 300 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు- ఎన్నికల్లో 41వేలు నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీ అందిస్తానని, కంటైనర్ తిరునల్ తిరిగి రప్పిస్తామని చెప్పిన ఆమెని తుంగలో తొక్కి ఫిషరీస్ జెట్టి పనులను కూడా నిలిపేసారన్నారు.ఈనెల 21వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ముందస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు వసంత కుమార్ రెడ్డి, నెల్లూరు శివప్రసాద్, శేషయ్య, శ్రీధర్ రెడ్డి, భాస్కర్, వెంకటరమణయ్య, కరుణాకర్, సీతారామయ్య, బల్లెం వెంకట రమణయ్య, అశోక్ కుమార్ రెడ్డి, పాముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేసిన అంగన్వాడీ సూపర్వైజర్లు

విశాలాంధ్ర:-మనుబోలు: మనుబోలు మండలంలోని మనుబోలు(2) మనుబోలు (హెచ్ డబ్ల్యు) జట్ల కొండూరు, కొమ్మలపూడి, అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ ఆదినారాయణమ్మ, మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు 0 నుండి 5 సంవత్సరాలకు చిన్నారులకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు: విజయ, నిర్మల, సీతారావమ్మ, సుబ్బరావమ్మ ఏఎన్ఎంలు సుహాసిని, రమణమ్మ ,ఆశా వర్కర్లు కామేశ్వరి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా పల్స్ పోలియో కార్యక్రమం:తహశీల్దార్

విశాలాంధ్ర:-మనుబోలు: మనుబోలు మండల వ్యాప్తంగా వాడ వాడవా పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. నాలుగు రూట్లల్లో 40 పైగా పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు 0 నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. బద్వేలలో సొసైటీ అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణయ్య పోలియో చుక్కలు వేశారు. పిడూరరుపాలెంలో గాలి రామకృష్ణారెడ్డి, అదేవిధంగా మనుబోలు అంబేద్కర్ నగర్ లో రాయపాటి కిరణ్, జట్ల కొండూరు భాస్కర్ రెడ్డి, కాటుపల్లి ఎంట్ర పార్టీ మహేంద్ర, మల్లికార్జునరెడ్డి, కొమ్మలపూడి మన్నెమాల ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ బందెల వేణుగోపాల్, కాగితాలు పూరు సర్పంచ్ చెముడు గుంట ఏడుకొండలు , లక్ష్మి నరసాపురం సర్పంచ్ సునీల్, మధు నాయుడు, మనుబోలులో పచ్చిపాల రామిరెడ్డి, పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎం లు అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలలోని మండలకేంద్రం అయిన వలేటివారిపాలెంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వలేటివారిపాలెం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం,నెల్లూరు జిల్లా రైతు వింగ్ వైస్ ప్రెసిడెంట్ కట్టా హనుమంతురావు,కందుకూరు నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు నల్లమోతు చంద్రమౌళి,పోలినేనిపాలెం ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర,చుండి ఎంపీటీసీ సభ్యులు చౌడబోయిన యానాది, అమ్మపాలెం సర్పంచ్ చెన్నెబోయిన ఓబులు కొండయ్య,జిల్లా గ్రీవెన్స్ సభ్యులు దామా రమేష్,నాయకులు, కార్యకర్తలు మధ్య భారీ కేక్ కట్ చేసి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ ప్రగడ వెంకటేశ్వర్లు, శివరామి రెడ్డి, పొట్టేళ్ల క్రిష్టయ్య,గుత్తా గోపి,చప్పిడి రాధా కృష్ణ, దివి వీరయ్య,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలు విజయవంతం చేశారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- చిట్రగుంట : బోగోలు మండలంలోని నాగులవరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,మాజీముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానికవైకాపా సీనియర్ నాయకుడు పాపనమల్లారెడ్డి మండలకన్వీనర్ మద్దిబోయిన వీరరఘు తోకలిసి ఆదివారం ఘనంగా నిర్వహించారు. పై కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు,బిజ్జం శ్రీనివాసులురెడ్డి, వెంకటరామిరెడ్డి, బత్తల విజయబాబు, పీతలరమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని వలేటివారిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ సిద్ద శివప్ప పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం వలేటివారిపాలెం మండలం లోని చుండి గ్రామంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు వారు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సీ హెచ్ ఓ శివ రామయ్య ఏ ఎన్ ఎం లు, ఎం ఎల్ హెచ్ పీ లు, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు, మొత్తం 144మంది పాల్గొన్నారు. చుండిలో ఏ ఎన్ ఎం లావణ్య,అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, రాజ్యలక్ష్మి, ఎం ఎల్ హెచ్ పీ శిరీష, ఆశా కార్యకర్త వరమ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పథకానికి అమరజీవి పేరు

విశాలాంధ్ర-ముత్తుకూరు ఉభయగోదావరి జిల్లాలో స్వచ్ఛమైన తాగునీరు అందించే పథకం కింద 3,050 కోట్ల రూపాయల నిధులతో అమరజీవి జలధార పేరును మంచినీటి పథకానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టడం నిజంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు గారి జ్ఞాపకార్థం ఈ పేరుతో తాగునీరు అందించడం మాకు ఎంతో ఆనందంగా ఉందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. శనివారం జనసేన సర్వేపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను వాడేసిన మెడికల్ వ్యర్థాలను గ్రామాల ఎంట్రన్స్ లో అక్కడక్కడ వేయడం వలన అంటు రోగాలు ప్రబలి ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. పర్యావరణాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది కాబట్టి ప్లాస్టిక్ వ్యర్థాలను మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయరాదని, గ్రామాలలోని డంపింగ్ యార్డ్ లలో గాని వేయాల్సి ఉంటుందన్నారు . తమ గ్రామాలలో పరిసర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు ఒక ఉద్యమం లాగా అవేర్నెస్ తీసుకువచ్చి అవన్నీ కూడా తొలగించే విధంగా నెలలో ఒక కార్యక్రమం అన్న చేసి ప్రతి ఒక్కరికి జ్ఞానోదయం అయ్యే విధంగా చేస్తే మన పల్లెలు పచ్చగా ఉంటాయని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మనుబోలు మండల ప్రధాన కార్యదర్శి శివరాత్రి సందీప్ వెంకటాచల మండలం నాయకులు పోర్టూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి సంక్షేమం - అన్ని వర్గాలకు సమ న్యాయం: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నారన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి .గత ఐదారేళ్లుగా నిరుపయెగంగా వున్నదళితుల ఇళ్ల స్థలాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం దామర మడుగు గ్రామంలో అరుంధతి వాడకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. అరుంధతి వాడలోని మాతమ్మ ఆలయంలో పూజలు ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు చేశారు. అరుంధతి వాడ సమీపంలో 2014 లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసినా స్థలాన్ని అభివృద్ధి చేయకుండా గత వైసిపి పాలనలో దళితులు నిరాదరణకు గురయ్యారు.బుచ్చిరెడ్డి పాళెం మండల టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్ దళితులకు జరిగిన అన్యాయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తేవడంతో తక్షణమే స్పందించిన ప్రశాంతమ్మ నివాస యోగ్యంగా లేని దళితుల ఇళ్ల స్థలంలో సొంత నిధులతో మట్టి తోలించి అధికారులతో మాట్లాడి 18 మందికి పట్టాలు ఇప్పించారు. ఏళ్ళ తరబడి న్యాయం జరగక ఎవరికి చెప్పుకోవాలో తెలియక బాధలు పడుతున్న అరుంధతీవాడ ప్రజలు ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పేదలకు పక్కా ఇళ్ళు,ఇళ్ల పట్టాల పంపిణీలో జరుగుతున్న జాప్యాన్ని ముఖ్యమంత్రి మరియు గృహ నిర్మాణ శాఖా మంత్రి దృష్టికి తెచ్చానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 18 నెలల కాలంలో దామరమడుగు గ్రామంలో 24 లక్షల 30 వేలతో నిర్మించిన డ్రైన్లు, 32 లక్షలతో విలేజ్ హెల్త్ సెంటర్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో 4 లక్షల ఎంపి లాడ్స్ తో ముస్లిం స్మశాన వాటిక నిర్మాణం, 8 లక్షల జల్ జీవన్ నిధులతో ఇంటింటికి కుళాయి సౌకర్యం, 25 లక్షల 15 వ ఆర్థిక సంఘ నిధులతో చేసిన అభివృద్ధి పనులు ఒక్క దామరమడుగు గ్రామంలోనే 1 కోటి 50 లక్షల 81 వేలు వెచ్చించి చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి బుచ్చిరెడ్డి పాళెం మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, స్థానిక శివాలయం ఛైర్మెన్ పూండ్ల శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య, ఎస్సి సెల్ కార్యదర్శి పీతల వెంకటరమణ,రైతు నాయకులు మధురెడ్డి, యువజన నాయకులు వెంకటేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా క ృషి చేయాలని కావలి శాసనసభ్యులు కావ్య క ృషా?రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం కావలి ముసునూరు 15వ వార్డు జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని కావలి ఆర్డిఓ వంశీక ృషా?,వైద్య అధికారులు, వార్డు నాయకులతో కలిసి ఎమ్మెల్యే కావ్య క ృషా?రెడ్డి ప్రారంభించారు.ఈ సందరరేగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వంటి వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, వార్డు నాయకులు తదితరులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

ఉద్యమ పదంలో నేను రామరాజు పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు ఉద్యమ పదంలో నేను అను పుస్తకాన్ని సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి వివేకం రామరాజు రచించారు 57 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ లో తన సుదీర్ఘ పోరాట పటిమను వివరిస్తూ రచించిన ఈ పుస్తకాన్ని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ సభ్యులు డాక్టర్ కే నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి అధ్యక్షతన ఆదివారం నెల్లూరులో ఓ కళ్యాణ మండపంలో జరిగిన సభలో ఆవిష్కరించారు. ఈ సందరరేగా సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ నారాయణ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లాలో యువజన సంఘంలో సభ్యుడిగా చేరి అంచలంచెలుగా తన పోరాటపాటలతో ఎదిగి జిల్లా కార్యదర్శిగా పనిచేసే రామరాజు తనకు గత 45 సంవత్సరాలుగా పరిచయం ఉందని అంకితభావంతో పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుకు తన వంతుగా పాల్గొనటమే కాక మొదటి నుంచి ఒక కార్మిక నాయకుడిగా ఏఐటియుసిలో నెల్లూరు నగరంలోని స్టవ్ హౌస్పేట ప్రాంతంలో ఎంతోమంది కార్మికులను తయారు చేయడమే కాక వారి సమస్యలపై సుదీర్ఘ పోరాటం చేసిన వ్యక్తి రామరాజు అని అన్నార.ు ఏదైనా ఉంటే నిర్భయంగా మొహమాటం లేకుండా చెప్పే వ్యక్తి రామరాజు. దానివల్ల రామరాజుకు కొంతమంది శత్రువులుగా మారారు అయినా ఏ రోజు వాటిని పట్టని రామరాజు ఈరోజు తన స్వీయ చరిత్ర రాయడానికి చేసినటువంటి ఈ ప్రయత్నం వలన భవిష్యత్తు తరాలకు నెల్లూరు నగరంలోని కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ చరిత్ర తెలిసేందుకు ఎంత దోహదపడుతోందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ తన విద్యార్థి సంఘం నాయకుడిగా నెల్లూరు జిల్లాకు వచ్చేవాడిని నాటి నుంచి నాకు రామరాజు గారు పరిచయమని ఆయన మూట వర్కర్స్ యూనియన్ నాయకుడిగా ఏఐటిఈసి లో నిరంతరం పోరాటం చేస్తుంటే వారిని ఆత్మ దనంతరం కావలిలో జరిగిన పార్టీ మహాసభలలో ఆయన జిల్లా కార్యదర్శిగా ఎన్నిక య్యారని ఆ సందర్భంగా రాష్ట్ర పార్టీ నుంచి తాను ఆ సభలకు పాల్గొనడం జరిగిందని ఈ సందరరేగా గుర్తు చేశారు ప్రతి నిత్యం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే వ్యక్తి రామరాజు అన్నారు గతంలో రామరాజు సారా ఉద్యమంలో హైదరాబాదులో జరిగిన విద్యుత్ ఉద్యమంలో పాల్గొనడం వేగాక పలు సందరాలేలో జైలు జీవితం కూడా గడిపిన వ్యక్తి అని అయితే ఆయనను సూర్తీగా తీసుకొని నేటి తరం కూడా రాజకీయంగా ఆయన చేపట్టినట్టు పోరాటలను అనుభవాలను పంచుకొంటూ జిల్లాలో యువత ముందుకు సాగాలని ఈ సందరరేగా ఈశ్వరయ్య యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీలకు చెందిన నాయకులు సిపిఎం జిల్లా పూల రమేష్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు జాస్తి కిషోర్ బాబు సిపిఐ ఎమ్మెల్యే నాయకులు కె రాంబాబు సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శులు పముజుల దశరథ రామయ్య, మోదుగుల పార్థసారథి సిహెచ్ ప్రభాకర్ దామ అంకయ్య సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శులు నంది పోగు రమణయ్య యామాల మధు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి జిల్లా కన్వీనర్ కే వినోదమ్మ రామరాజు అభిమానులు కుటుంబ సభ్యులు కమ్యూనిస్టు పార్టీ చెందిన తిరుపతి నెల్లూరు ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. వేదిక మీద ఆశీస్సులైన వారందరినీ రామరాజు సత్కరించారు. భారత కమ్యూనిస్టు పార్టీకి రామరాజు కుమార్తెలు వారి తండ్రి పుస్తక ఆవిష్కరణ సందరరేగా రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీకి 50 వేల రూపాయలు జిల్లా కమ్యూనిస్టు పార్టీకి 50 వేల రూపాయలు విరాళాన్ని సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ చేతుల మీదుగా అందించారు ఈ కార్యక్రమంలో రామరాజు కుమార్తెలు అరుణ అపరా?ల వారి కుటుంబ సభ్యులు తమ తల్లిదండ్రుల పేరుతో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేశామని దాని పేరు శాంతారామం ఫౌండేషన్ అని దాని దాని ద్వారా పేద విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు

పతి అడుగు 2029 ఎన్నికల వైపే

జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందాం:మేకపాటి

విశాలాంధ్ర-జలదంకి: ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి. ప్రతి అడుగు 2029లో జరిగే ఎన్నికల వైపే వేయాలని, జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రతి నాయకులు కదలి రావాలని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు నిలుపునిచ్చారు. ఆదివారం జలదంకి మండలంలోని కృష్ణ పాడు గ్రామంలో పుట్టినరోజు వేడుకలు నాయకులు పద్మనాభరెడ్డి, గోపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఇస్కా మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జలదంకి మండలంలో వైసీపీ నేతల మధ్య ఎలాంటి పొరపక్షాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ అలీ అహ్మద్, మండల వైసీపీ నాయకులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, సర్పంచ్ కృష్ణారెడ్డి, రావి ప్రసాద్ నాయుడు, వల్లం రెడ్డి జగదీశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జలదంకి, తదితర గ్రామాలలో జగనన్న పుట్టినరోజు వేడుకలు అక్కడి నేతలు ఘనంగా నిర్వహించారు.

నిండు జీవితానికి - రెండు చుక్కలు: జాగర్లమూడి

విశాలాంధ్ర-కొండాపురం : ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు క మండలంలోని ఆదిమూర్తిపురం గ్రామం లోజాతీయ పోలియో దినోత్సవం కార్యక్రమం లో పాల్గొని చిన్నారుల కు పోలియో చుక్కలు వేసిన నీటి సంఘం చెర్మన్ జాగర్లమూడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలియోవ్యాధి నుంచి శాశ్వత రక్షణ భవిష్యత్ తరాలకు ఆరోగ్యమైన జీవితం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించిన తోడేటి సుబ్రమణ్యం

విశాలాంధ్ర- ఆత్మకూరు : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బస్టాండ్ సెంటర్లో తోడేటి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, బాణా సంచా కాల్చారు. ఈ జన్మదిన వేడుకల్లో పట్టణ ప్రజలు వైయస్సార్ అభిమానులు, వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పుట్టినరోజు వేడుక

విశాలాంధ్ర-కావలి: సంయుక్త సేవా సంస్థ సభ్యులు సామాజిక సేవా తత్పరులు గంథం ప్రసన్నాజనేయులు, నేలటూరి శివప్రసాద్ రెడ్డిల జన్మదినం సందర్భంగా కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థుల మధ్య ఘనంగా పుట్టినరోజు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, ఆర్ వి డి ఎస్ వెంకటేశ్వర్లు,షేక్ మహబూబ్ బాషా,కాగొలు ృ.రాందుర్గ విద్యార్థిని విద్యార్థులు మరియు ట్యూషన్ టీచర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న గంథం ప్రసన్నాజనేయులు,నేలటూరి శివప్రసాద్ రెడ్డిలు ఆడంబరాలు పోయి వృదా ఖర్చులు చేయకుండా పేద పిల్లల మధ్య పుట్టినరోజు వేడుకను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. గంథం ప్రసన్నాజనేయులు, నేలటూరి శివప్రసాద్ రెడ్డిలు సంయుక్త సేవా సంస్థ ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకూ సంస్థకు సహాయం సహకారాలు అందజేస్తూ సంస్థకు సపోర్ట్ చేస్తున్నారని చెప్పారు. సంస్థ ద్వారా అనేక మందికి సేవలందించిన సేవా తత్పరులని తెలిపారు.ఈ సందర్భంగా ఇద్దరికీ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు వారికి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,మరెంతో మందికి ఇలాంటి సేవలు మరెన్నో అందించాలని ఆ భగవంతున్ని మనస్పూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విడవలూరు: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు విడవలూరులో ఘనంగా జరిగింది దళిత వైయస్సార్సీపి యువజన నాయకులు నల్లపరెడ్డి రంజిత్ కుమార్ రెడ్డి 53వ కేకులు కట్ చేసే కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయన అన్నారు

ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-కావలి ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం నందు డోర్ డెలివరీ మాసోత్సవాలను ఈనెల 20 నుంచి జనవరి 19 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నట్టు ఏపియస్ ఆర్టీసీ కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) యం కల్పన తెలిపారు. ఆర్టీసీ లాజిస్టిక్ సర్వీస్ ద్వారా 84 ప్రధాన నగరాల్లో, పట్టణాల్లో 10 కిలోమీటర్ల పరిధిలో ఒక కేజీ నుంచి 50 కేజీల వరకు పార్సిల్ను డోర్ డెలివరీ చేయనున్నామన్నారు. ఆర్టీసీ నందు తక్కువ ధరతో అతివేగంగా, సురక్షితంగా గమ్యస్థానానికి చేరుస్తామని ఆమె తెలిపారు . క్రిస్టమస్, నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగలకు గ్రీటింగ్ కార్డులు, బహుమానాలు, తినుబండారాలు పంపేవారు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆమె కోరారు.

పంచాయతీలో వనరుల పెంపుపై శిక్షణ

విశాలాంధ్ర-ముత్తుకూరు: గ్రామపంచాయతీలలో ఆదాయం వనరుల పెంపుపై సాంకేతిక వ్యూహాలు అనే అంశంపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయాల్లోని వివిధ శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో నాగమణి తెలిపారు. శనివారం మూడవ శనివారం కావడంతో ఆయా పంచాయతీలలో కూడా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మనల్ని అన్ని పంచాయతీలలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల ఎంపీడీవో సుగుణ, ఈవో పిఆర్డి హేమంత్ కుమార్, పరిపాలనాధికారి శివ భాస్కరరావు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కలువాయి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కలువాయి మండలం వేరుబోట్లపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా కలువాయి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, జెడ్పిటిసి సభ్యులు బులగాకుల అనిల్ కుమార్ రెడ్డి , ఎంపీపీ లక్ష్మీదేవి కలిసి వేరుబోట్లపల్లి గ్రామానికి చేరుకొని దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు బులగాకుల అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,"ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పొదలకూరు పొదలకూరు పట్టణంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి, జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని భారీ కేక్ను కట్ చేసి పరస్పరం పంచుకున్నారు.జగన్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవాలనే ఉద్దేశంతో అనంతరం పట్టణంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించిన వైయస్సార్సీపీ నాయకులు అక్కడ నివసిస్తున్న వృద్ధులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత సూచనల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు మండల నాయకులు తెలిపారు. ఈ వేడుకల్లో వైయస్సార్సీపీ మండల నాయకులు కోనం చిన బ్రహ్మయ్య,బచ్చల సురేష్ కుమార్ రెడ్డి, షేక్ అంజాద్, పెదమల్లు రమణారెడ్డి, ఆకుల గంగిరెడ్డి, యనమల శ్రీనివాసుల రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, రావుల ఇంద్రసేనా గౌడ్, పముజుల శంకరయ్య,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని పంటపాలెం వైసిపి నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజలకు సుపరిపాలన అందించాలని ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి. అలాగే అమ్మ ఒడి, విద్యా దీవెన, రైతు భరోసా, వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంటపాలెం ఎంపీటీసీ సభ్యులు రావి విజయ కుమార్ రెడ్డి, సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, ఉప సర్పంచ్ టిన్నెలపూడి బ్రహ్మానందం, నాయకులు సంగారెడ్డి, దిలీప్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మనోహర్ నాయుడు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

దుకాణాలపై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-ముత్తుకూరు చిల్లర దుకాణాలపై విజిలెన్స్ సిఐ శ్రీహరి ఆధ్వర్యంలో ఆదివారం దాడులు నిర్వహించారు. బియ్యం బస్తాపై 25 కేజీలు అని రాసి ఉండడం అందులో 23 కేజీలు మాత్రమే ఉండడాన్ని పరిశీలించడం జరిగింది. అలాగే తూకాలలో తక్కువ చూపించడానికి కూడా పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు. మొత్తం తొమ్మిది షాపులలో తాము దాడులు చేయగా అన్ని షాపులలో పై అంశాలు బయటపడ్డాయని వారు తెలిపారు. 9 షాపులో యజమానులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

ధ్యాన కార్యక్రమాలు

విశాలాంధ్ర-జలదంకి. జలదంకి మండలంలోని శ్రీ శేష సాయి పిరమిడ్ ధ్యాన మందిరంలో 11 రోజుల ధ్యాన కార్యక్రమాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ధ్యానంతోనే శాంతి చేకూరుతుందన్నారు. ప్రతి మనిషి జీవితంలో శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాలు చామదల

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నందలూరు: రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు మరే ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమ మంటే గుర్తొచ్చేలా జగనన్న పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నందలూరు బస్టాండ్ కూడలిలోని వైయస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, వైఎస్ఆర్సిపి నాయకులు గౌబ్బిళ్ళ త్రినాథ్, గీతాల నరసింహారెడ్డి, అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి,నడివీధి సుధాకర్,అజీజ్, సోమిశెట్టి ప్రభాకర్, బయన బోయిన భాస్కర్ యాదవ్, గుణ యాదవ్, షేక్ షావల్లి, ఉప సర్పంచ్ ఇబ్బు, అరిగే నాని, నాగసుబ్బయ్య, మోదపోతుల సుధాకర్, మధు రాజు, కాకి చంద్ర, గ్రీష్మంత్ రెడ్డి, పుత్త శంకర్, ముమ్మడిశెట్టి సుధాకర్, బ్యాంకు నారాయణ, అఖిల్, ఏలూమలై, ఎముక దుర్గయ్య, గుండు గోపాల్ రెడ్డి, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - లింగాల : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలు లింగాల గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు మండల కన్వీనర్ బాబూరెడ్డి తెలిపారు. రచ్చబండ అనంతరం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల వైఎస్సార్సిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు, వికలాంగులకు, వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల యూత్ కన్వీనర్ అలవలపాటి మనోహర్ రెడ్డి, మల్లికేశ్వర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అలవలపాటి శ్రీనివాసులు రెడ్డి, లింగాల సర్పంచ్ జులువాకర్,మండల యూత్ నాయకుడు అలవలపాటి విజయ్ కుమార్ రెడ్డి లతోపాటు మండల, గ్రామ స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

విశాలాంధ్ర - లింగాల : మండలంలో ఆదివారం ఇంటెన్సివ్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసన్న కుమార్ తెలిపారు. లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మొత్తం 32 బృందాలను ఏర్పాటు చేసి, 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 3,598 మంది చిన్నారులు ఉండగా, ఈరోజు 3,507 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించారు. మిగిలిన చిన్నారులకు ఈ నెల 22, 23 తేదీల్లో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆయన తెలిపారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

విజయవంతంగా స్కౌట్ మాస్టర్ శిక్షణ పూర్తి

విశాలాంధ్ర-కడప వైవీయూ : గత వారం రోజుల నుంచి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ప్రధాన శిక్షణా కేంద్రంలో జిల్లా చీఫ్ కమీషనర్ డాక్టర్ షేక్ శంషుద్దీన్ ఆదేశాల మేరకు ఎల్.ఓ.సి డాక్టర్ కమల కన్నన్, శివ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో బేసిక్, అడ్వాన్స్ కోర్సు ను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి, కళాశాలల నుంచి దాదాపు ఎనభై మంది పాల్గొన్నారు. ఎల్.ఓ సిల ఆధ్వర్యంలో వివిధ అంశాలు, స్టార్ గెజింగ్, ఫస్ట్ ఎయిడ్, మ్యాపింగ్, హైక్, పట్ల పలు విషయాలు తెలుసుకున్నారు. అనంతరం ప్రతి ఒక్క అంశంపై పూర్తి స్థాయిలో చర్చించి ప్రతి ఒక్క పాఠశాల లో యూనిట్ ప్రారంభించడానికి సిద్ధమయ్యారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, కోశాధికారి శివ శంకర్ రెడ్డి, సహాయ సిబ్బంది శివ ప్రసాద్, అమర్నాథ్ బాబు, సగినాల అహమ్మద్, రాజేష్, బాల సుందరం, మహేశ్వర రెడ్డి, పాల్గొని శిక్షణను విజయవంతం చేశారు.

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వల్లూరు : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం వల్లూరులో ఘనంగా నిర్వహించారు. మాజీ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జగన్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎవరో చేయని విధంగా సుపరిపాలన అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. తన ఐదేళ్ల పాలనలో ప్రజల జీవితాల్లో వెలుగులు చూసామన్నారు. మళ్లీ ప్రజలు జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుర్రంపాటి వెంకటసుబ్బారెడ్డి, గోటూరు ఎంపీటీసీ సోమల రామకృష్ణారెడ్డి, గుర్రంపాటి విశ్వనాథరెడ్డి, గుండ్లూరు నాగ సుబ్బారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భూపేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ బ్యాంక్ చైర్మన్

విశాలాంధ్ర-అట్లూరు : జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డికి కడప జిల్లా పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ భూపేష్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నతికి చేరుకొని ప్రజాసేవకు కంకణబద్ధులై పనిచేస్తారని వారు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. అంకిత భావం, నిబద్ధత, క్రమశిక్షణ, కార్యకర్తలకు అండగా ఉండే నైజం కలిగిన భూపేష్కు ఈ పదవి అప్పుడెప్పుడం పార్టీలో శ్రమించే వారికి ప్రాధాన్యత లభిస్తుందనడానికి ఇదే తార్కానమని వారు గుర్తు చేశారు. అలాగే కడప జిల్లా అభివృద్ధితోపాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను అన్ని విధాల అభివృద్ధి చేయాలని రాబోయే రోజుల్లో మరెన్నో పదవులను అలంకరించాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

ఐదు సంవత్సరాలలోపు పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోవాలి

విశాలాంధ్ర - వేముల : వేముల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి గారులిపిల్లల కు పల్స్ పోలియో చుక్కలువేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి బిడ్డ నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో వ్యాక్సినేషన్ వేయించాలి అని తల్లిదండ్రులకి సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల మండల వైద్య అధికారిని డాక్టర్ శరణ్య వైద్య సిబ్బంది తెలుగు దేశం నాయకులు ఓబుల్ రెడ్డి యాదవ్ తెలుగు దేశం పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

త్యాగాలతో పునీతనమైన పార్టీ సిపిఐ

శత వార్షికోత్సవ వారోత్సవాల సిపిఐ జెండా ఆవిష్కరణలో జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడపరూరల్ : దేశ రాజకీయాలలో కమ్యూనిస్టు ఉద్యమం నిర్వహించిన పాత్ర గర్వించదగినదని, దోపిడీ ఉన్నంతవరకు మరో వందేళ్లయిన కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వందేళ్ళ వార్షికోత్సవ వారోత్సవాలు కడప నగరం మృత్యుంజయ కుంటలో ప్రారంభమైనాయి. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర సిపిఐ జెండా ఆవిష్కరణ చేపట్టారు. సిపిఐ వందేళ్ళ వార్షికోత్సవ కేకను సీనియర్ నాయకులు జయరామయ్య కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ 1925, డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ సిపిఐ నేనన్నారు. దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సిపిఐ మాత్రమేనన్నారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతం పేరుతో కులం పేరుతో భాష పేరుతో భావం పేరుతో దేశ నాయకుల పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదని ఆరోపించారు. రాష్ట్ర విభజన హామీలను, నిధుల కేటాయింపులను, సెయిల్ ప్రభుత్వ రంగ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు మోడీ ప్రభుత్వం మోకాలడ్డడం రాష్ట్రంలోని ప్రభుత్వాలు వంత పాడటం దారుణమన్నారు. 2026 జనవరి 18న ఖమ్మంలో జరిగే జాతీయస్థాయి సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవా లను విజయవంతం చేయాలన్నారు. సిపిఐ వందేళ్ళ వేడుక సందర్భంగా సీనియర్ నాయకులు జయరామయ్య ను శాలువా కప్పి పూలదండ వేసి కమ్యూ నిస్టు పార్టీకి చేసిన వారి సేవలను గుర్తు చేసుకుంటూ సన్మానించారు.సిపిఐ మృత్యుంజయ కుంట శాఖ కార్యదర్శి వడ్ల భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ, సహాయ కార్యదర్శి శంకర్ నాయక్, నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం, మల్లికార్జున, సుబ్బరాయుడు, భీమరాజు, గద్దం శీను, చంద్ర, శివతేజ,భాగ్యమ్మ, పెంచలమ్మ, మల్లీశ్వరి, వెంకటమ్మ, రాకేష్, పాండువర్మ, ఉమాదేవి, జయలక్ష్మి, గంగమ్మ, లక్ష్మీదేవి, సుకన్య, రాజమ్మ పాల్గొన్నారు.

నేటి యువతరానికి జగన్ ఆదర్శం

- అధికారం కోసం అబద్ధాలాడే తత్వం కాదు - కష్టపడే మనస్తత్వం -ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: నేటి యువతరానికి వైసీపీ అధినేత జగన్ ఆదర్శమని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి స్పష్టీకరించారు. పట్టణ పరిధిలోని భాకరాపురంలో ఆదివారం వైయస్సార్ ఆడిటోరియంలో జగన్ జన్మదినం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ అధికారం కోసం ఆరాటపడే తత్వం కాదని కష్టపడే మనస్తత్వం అని జగన్ ను ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వైదొలిగిన తర్వాత అనేక కష్టాలను జగన్ ఎదుర్కొన్నారన్నారు. 16 నెలల పాటు జైలు జీవితం కూడా గడిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వైసీపీని స్థాపించిన తర్వాత ఎంతో కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో దాదాపు 65 శాతం వరకు వాటర్ గ్రిడ్ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. కానీ చంద్రబాబు మాత్రం వాటర్ గ్రిడ్ పనులు తన హయాంలోనే మొదలు పెట్టామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన వాటర్ గ్రేడ్ పనులు కూటమి సర్కార్ పూర్తి చేస్తుందో లేదో అర్థం కాలేదన్నారు. అలాగే గండికోట ప్రాజెక్ట్ నిర్మాణం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సుమారు 90 శాతం వరకు పనులు పూర్తయ్యాయన్నారు. చిత్రావతి, పైడిపాలెం ప్రాజెక్టుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి కృష్ణా జలాలను రప్పిస్తే ఇది కూడా చంద్రబాబు రాజకీయం చేశారన్నారు. తన హయాంలోనే ఆ రెండు ప్రాజెక్టులకు కృష్ణా జలాలను తెప్పించానని చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కేవలం రంగులు మార్చి తన హయాంలోనే జరిగాయని చెప్పుకోవడం చంద్రబాబుకు బాగా అలవాటైపోయిందన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఏమి చేశారన్నది ప్రజలకు తెలుసు అన్నారు. దేశ విదేశాలలో కూడా జగన్ బర్త్ డే జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు పాలనలో విసిగివేసారిన ప్రజలు జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో కనిపిస్తోందన్నారు. ప్రజల ఆకాంక్ష తప్పక నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను కాపాడుకుందాం: ఎస్టీయు

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను కాపాడుకునే తరుణం ఆసన్నమైందని ప్రాతినిధ్యాల ద్వారా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ బడులను కాపాడుకుందామని ఎస్టియు కడప జిల్లా శాఖ అధ్యక్షుడు సంగమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వేంపల్లి లోని ఎస్టియు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యా రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రభుత్వ పాఠశాల విద్యారంగాన్ని బలహీనపరుస్తున్నాయని కార్పొరేట్ వ్యవస్థను ప్రోత్సహించే విధంగా ఉన్నాయని ఉచిత విద్య నుంచి భవిష్యత్తులో ప్రభుత్వాల వైదొలిగేలా కనబడుతోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి అమలు చేస్తున్న పథకాలు చూస్తుంటే ప్రపంచ బ్యాంక్ షరతులకు లోబడి కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాలు ఈ దేశంలో రాష్ట్రంలో కూడా అమలు కావాలంటే నూతన విద్యా విధానము ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి విపరీతమైన బోధనేతర కార్యక్రమాలను పాఠశాల విద్యలో అమలు చేస్తున్నారని సంగమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.సాల్ట్ పథకం అమలు ద్వారా ఉపాధ్యాయుడు స్వేచ్ఛగా బోధించే హక్కును కోల్పోయారని, సిలబస్ కు సంబంధంలేని ప్రశ్నాపత్రాల ద్వారా మూల్యాంకన విధానాన్ని అపహాస్యం చేస్తున్నారని ప్రతి నెల ఒక బోధనేతర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి బోధనకు ఆటంకం కల్పిస్తున్నారని ఒక విద్యా సంవత్సరం మధ్యలో కొత్త కార్యక్రమాలు అమలు వల్ల విషయ పరిజ్ఞానాన్ని సంపూర్ణంగా విద్యార్థికి అందజేయలేని పరిస్థితికి ఉపాధ్యాయుడు చేరుకుంటున్నాడని తీవ్ర ఆవేదనలో ఒత్తిడిలో ఈరోజు ఆంధ్రప్రదేశ్లోని ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ఇలాగే పరిస్థితి కొనసాగితే బడుగు బలహీన వర్గాల పిల్లలకు నష్టం చేసిన వాళ్ళం అవుతాం కాబట్టి సరైన ప్రాతినిధ్యాల ద్వారా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను ఉపాధ్యాయులుగా మనమంతా సంఘటితంగా కాపాడుకోవాల్సిన తరుణం అసన్నమైందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి, రీజియన్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి డి సి గోవిందు భాస్కర్ రెడ్డి, చక్రాయపేట నాయకులు అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీనరసింహ తదితర నాయకులు పాల్గొన్నారు.

పోలియో రహిత రాష్ట్రంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

రెండు పోలియో చుక్కలతో పిల్లల అంగవైకల్యాన్ని నిర్మూలిద్దాం: టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు

విశాలాంధ్ర - సుండుపల్లె : పోలియో రహిత రాష్ట్రంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రెండు పోలియో చుక్కలతో అంగవైకల్యాన్ని రాకుండా చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆదివారం మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆరోగ్య వైద్యులు ఉదయం మండల కేంద్రంలోని రవి కూలింగ్ షాప్ దగ్గర చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఐదు సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లలందరికీ టీకాలు వేయించడం వల్ల చిన్నారులకు రక్షణ కవచంలా పనిచేస్తాయని చిన్నారులకు సంపూర్ణ రక్షణ,శాశ్వత అంగవైకల్యాన్ని నివారించే రోగనిరోధక శక్తిగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు రుబీనా, తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి శివారెడ్డి,యూనియన్ భాష,చెన్నం శెట్టి వెంకటరమణ,పురం భాస్కర, అంజి,నగేష్,తోట రవీంద్ర, రామచంద్ర,రెడ్డిచర్ల సిద్దయ్య, మునిస్వామి,ఆరోగ్య సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆరోగ్య సంక్షేమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో...

మండల పరిధిలోని ఎర్రబల్లి హరిజనవాడలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిమూర్తి శ్రీరాములు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ పోలియో వ్యాధిని నిరోధించడానికి అత్యంత సురక్షితమైన ప్రభావంతమైన మార్గము పోలియో చుక్కలు వేయించడం ఈ చుక్కల వల్ల శరీరం పోలియో వైరస్‌తో పోరాడి యాంటీ బాడీలను ఉత్పత్తి చేస్తుందన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవం ప్రపంచం మొత్తం పోలియో వ్యాధిని కూటమి ప్రభుత్వం నిర్మించడానికి చేస్తున్న ప్రయత్నాలను గుర్తించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 24, డిసెంబర్ 21 ప్రపంచం పోలియో దినోత్సవం జరుపుకుంటారన్నారు. కార్యక్రమములో అంగన వాడి టీచర్ రమాదేవి, ఆశ వర్కర్ కమలమ్మ, ఆయా బాలమ్మ పాల్గొన్నారు.

శ్రీనివాస అభ్యుదయ పాఠశాలలో..



పట్టణంలోని శ్రీనివాస అభ్యుదయ పాఠశాలలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో స్నేహిత అమృతహస్తం సేవా సమితి రాజు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది చిలకమ్మ, సునీత, ఆశా కార్యకర్తలు రమీజ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పోలియో మైలైటిస్ అనే వ్యాధి పోలియో వైరస్ వల్ల వచ్చే అంటు వ్యాధి అని ,ఈ వ్యాధి వల్ల కండరాలు బలహీన పడటం ,కాళ్ళు చేతులు పడిపోవడం , పక్షవాతం సంభవించడం జరుగుతుంది అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు దివంగత రూజ్ వెల్ట్,ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి లాంటి వాళ్లు పోలియో వ్యాధికి గురి అయ్యారని తులసి రెడ్డి అన్నారు .ఈ వ్యాధికి మందులు లేవు .కానీ పోలియో వ్యాక్సిన్ తో పూర్తిగా నివారించవచ్చునని తులసి రెడ్డి అన్నారు .1972 నుంచి పోలియో వ్యాక్సిన్ టీకాలు వచ్చినప్పటికీ ,1995 నుంచి పల్స్ పోలియో ప్రోగ్రాం అంటే దేశమంతా ఒకే రోజు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ప్రారంభమైంది అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం అతి పవిత్రమైన, ప్రధానమైన కార్యక్రమం అని ,ఐదు సంవత్సరాలలోపు ప్రతి బిడ్డకు రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి వేమిరెడ్డి నాగభూషణ్ రెడ్డి, ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్ కుమారి, గ్రామ సచివాలయ సిబ్బంది రాజేశ్వరి శివ,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, అమర్నాథ్ రెడ్డి , ఉత్తన్న ,,ఐచర్ రమణ ,చిన్నకోట్ల నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

విశాలాంధ్ర - వేముల : వేముల మండలంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యల పరిష్కారం కోసం పులివెందుల ఆర్డీఓ జి చిన్నయ్య ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు గా వేముల తాసిల్దార్ రెడ్డి లక్ష్మీ, ఉప తహసీల్దార్ జగదీష్ బాబు తెలిపారు. మండల పరిధిలో రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న గ్రీవెన్స్ సెల్ లో పాల్గొని తమ సమస్య లకు పరిష్కారం చేసుకోవాలి అని తహసీల్దార్ మండల ప్రజలకు తెలియ చేసారు.

జగన్‌ను కలిసిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర - లింగాల : మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రామన్నుతల పల్లి గ్రామ మాజీ సర్పంచ్ వై గంగిరెడ్డి ఆదివారం బెంగళూరులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని బస్టాండ్ కూడాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ కన్వీనర్ యం.రామస్వామి రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి నాయకులతో కలిసి కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇస్మాయిల్ రెహమాన్ ఖాన్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం వైసిపి అధినేత జగన్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్ ఆడిటోరియంలో నిర్వహించిన జగన్ జన్మదిన వేడుకలకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హాజరయ్యారు.మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్ర హానికి పూలమాలవేశారు. 21 వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి జగనన్న అన్నారు. జగనన్న పుట్టినరోజున ప్రతి ఒక్కరి పేదల హృదయాల్లో ఉన్నారని జగనన్న జన్మదినం ప్రతియేటా ఆనంద ఉత్సవాల మధ్య ఇలాగే వేడుకలను జరుపుకుం టామన్నారు.

శ్రీవారి ఆలయ సమీపంలో..

పట్టణంలో శ్రీవారి ఆలయ సమీపంలో ఆదివారం లక్కిరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ సివిల్ సప్లస్ డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, దేరంగుల చంద్రమౌళి, కనకం, నాగరాజు, అంబకపల్లి బాలుడు, పొట్టి పాటి మాధవాచారి,వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఊరు వాడల ఘనంగా జరుపుకుంటున్నారని, జగన్ మోహన్ రెడ్డి ప్రతి కార్యకర్తల గుండెల్లో ప్రజల మనసుల్లో నిలిచారన్నారు. ఇలాంటి జన్మదినం వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు జగనన్న ఈ జన్మదిన వేడుకలను టెంకాయల శీను ఆధ్వర్యంలో వేడుకలు జరగడం సంతోషమని, ఈ వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొనడం మరీ సంతోషంగా ఉందన్నారు.

వికలాంగుల కమ్యూనిటీ భవనంలో..

స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఆదివారం వైసిపి అధినేత జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన సింహాద్రిపురం మండల ఇన్‌చార్జి దేవిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, బిఎస్ బ్రహ్మానందరెడ్డిలు వైసిపి నాయకుడు అరవిందనాథరెడ్డి సమకూర్చిన దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి,మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

26వ వార్డులో...

పట్టణ పరిధిలోని 26వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో మాజీ సీఎం జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యలో భారీ కేక్‌కట్ చేశారు. ఈ వేడుకలకు మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డి, వైసిపి నాయకులు పద్మనాభరెడ్డి, చంద్రమౌళి, కనకం, కోడిగుడ్ల సంపత్,చన్నారులు పాల్గొన్నారు. వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి పట్ల నగరిగుట్ట ప్రజలు ఎనలేని ప్రేమాభిమానాలు చూపిస్తున్నారని, జగనన్న జన్మదిన వేడుకల్లో ఇంత ఘనంగా కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో జరగడం సంతోషమన్నారు.

పార్టీ సభ్యులకు రాజకీయ సైద్యంతిక శిక్షణా తరగతులు

సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర-పుత్తూరు: బూర్జువా పార్టీలకు అధికారమే తప్ప ప్రజా సమస్యలు పట్టవని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి అన్నారు. పుత్తూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో డి.మహేష్ అధ్యక్షతన ఆదివారం పార్టీ సభ్యులకు ప్రజాసంఘాల నాయకులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాజీ ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటరమణ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతుల్లో సిపిఐ నాయకులు గోపి చంద్రబాబు, రమణ, నవీన్, తిరుమలయ్య, కృష్ణారెడ్డి, దిలీప, బాబు, సర్వనా, రాజగోపాల్, రోజా మీనా సాయి కిరణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర-తిరుపతి: జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం ఎంఆర్ పల్లి అర్బన్ హెల్త్ సెంటర్ లో పోలియో చుక్కలను పిల్లలకి వేసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియో చుక్కలు ప్రతి తల్లితండ్రి తప్పనిసరిగా తమ చిన్నారులకు వేయించాలని ఎమ్మెల్యే కోరారు. పోలియో చుక్కలు వేయించకపోతే భవిష్యత్ లో పోలియో వ్యాధి కారణంగా వైకల్యాన్ని పిల్లలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఆయన హెచ్చరించారు. పోలియోరహిత రాష్ట్రంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్, వన్నెకుల క్షత్రియ కార్పోరేషన్ డైరక్టర్ బాలసుబ్రమణ్యం అయ్యంగార్, టిడిపి సీనియర్ నాయకులు కందాటి సురేష్, టిడిపి నగర అధ్యక్షులు చిన్నబాబు, జెడబ్ల్యూ విజయ్ కుమార్, తేజస్వీ బాబు, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, నాగార్జున రావు, పూసా మాధవ రావు, డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఇమ్యూనైజేషన్ స్పెషల్ ఆఫీసర్ రామ్ నాథ్ రావు, ఇమ్యూనైజేషన్ అధికారిణి శాంతి కుమారి, జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు ప్రశంసనీయం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గత ఏడు రోజులుగా జీడ్సీ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న బేసిక్ స్కౌట్స్ మాస్టర్ల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా చిన్న తనంలో స్కౌట్ విద్యార్థి అని, చాలా సార్లు తిరుమలకు స్కౌట్స్ తరపున వెళ్లి శ్రీవారికి సేవలు అందించినట్లు చెప్పారు. స్థానికంగా తన మిత్రుడు రమేష్ సారథ్యంలో సేవాకార్యక్రమాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ చురుగ్గా పాల్గొంటున్నారని ప్రశంసించారు. అలాగే ప్రస్తుతం శిక్షణ పొందిన స్కౌట్ మాస్టర్లు వారి పాఠశాలలోని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కొరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కమీషనర్ జి. వెంకటేశ్వర్లు, ఇంచార్జి కార్యదర్శి జి. విజయ్ కుమార్, స్కూల్ గేమ్ జిల్లా కార్యదర్శి కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, స్కౌట్ మాస్టర్లు సత్యనారాయణ, మణి, షేక్ అజారుద్దీన్, మహేంద్ర, మణికంఠ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ ఆయన బ్యానర్లు పెట్టి నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి ఉత్సాహంతో పండుగ వాతావరణం లాగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల వైఎస్ఆర్సిపి నాయకులు రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి,బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మోగసాల రెడ్డప్ప,పంచాయతీ సర్పంచులు,ఎంపీటీసీలు స్వచ్ఛందంగా పాల్గొని పుట్టినరోజు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

జగన్ జన్మదినం సందర్భంగా దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-చిట్టమూరు : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు,దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ డిఆర్ యుసిసి సభ్యులు చిట్టమూరు మండలం మొలకలపూడికి చెందిన పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజల మద్దతుతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా ఆయన ముద్ర కనిపిస్తుందని,ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తెచ్చిన వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వమే మంచి రోజులు త్వరలోనే వస్తాయని తెలియజేశారు.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలి

తిరుపతి రూరల్ ఎంపిపి మూలం చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిరుపతి రూరల్ మండల ఎంపిపి మూలం చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పేరూరు గ్రామంలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికి రెండు చుక్కలు: టీడీపీ మండల అధ్యక్షుడు

విశాలాంధ్ర - రామకుప్పం : ఐదు సంవత్సరాల లోపు పిల్లల కు తప్పకుండా రెండు చుక్కలు పల్స్ పోలియో మందు వేయించి పోలియె రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు దోహదపడాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పిల్లలకు రెండు చుక్కలు వేసి ప్రారంభించారు కార్యక్రమంలో ఐటీడిపి మండల అధ్యక్షుడు సురేష్, మండల మైనారిటీ అధ్యక్షుడు ఆదిల్ బాషా, నిసార్, మరియు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

జగనన్న పాలనలోనే సంక్షేమం,అభివృద్ధి

విశాలాంధ్ర-కోట: జగనన్న పాలనలోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని వైఎస్ఆర్.సి.పి.రాష్ట్ర సీఈసీ సభ్యులు పేర్నాటి శ్యాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కోట క్రాస్ రోడ్డులోని దివంగత ముఖ్యమంత్రి. వైయస్సార్ విగ్రహం వద్ద ఆదివారం వైకాపా మండల పార్టీ అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాణా సంచకాల్చి, భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్యాంప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఇప్పటివరకు దేశంలోని ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి కోటయ్య,పాదర్తి రాధాకృష్ణారెడ్డి, యరటిపల్లి మధుసూదన్ రెడ్డి,నాగూర్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు షేక్ రేష్మ,సుధా రెడ్డి, భక్తవత్సల రెడ్డి పరంధామిరెడ్డి, పుట్టా నారాయణ, శ్రీరామ్ సురేష్, ఆములూరు, నాగార్జున, నాగరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పక్షవాతానికి స్వస్తి పోలియో చుక్కలతోనే సాధ్యం

విశాలాంధ్ర - కుప్పం: 5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో చుక్కలు వేసుకొనేలా చూడాలని పిల్లల తల్లితండ్రులకు మాజీ జడ్పీటీసీ బేటప్ప తెలిపారు. పోలియో వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి, ఇది శాశ్వత పక్షవాతానికి కారణమవుతుంది, ఒ ఎన్ కొత్తూరులో పోలియో చుక్కలు వేసి కార్యక్రమం ను ప్రారంభించారు.

రెండు చుక్కలు - జీవితాంతం రక్షణ: నగరి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుత్తూరు: భవిష్యత్ తరాల ఆరోగ్య రక్ష కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం పుత్తూరు ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 0-5 ఏళ్ల లోపు చిన్నారులకు చుక్కలు వేయడమే లక్ష్యమని తెలిపారు.?పోలియో చుక్కలు వందశాతం సురక్షితమని, ఎటువంటి అపోహలు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు.?పనులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా, "రెండు చుక్కలు - జీవితాంతం రక్షణ" అని గుర్తించి, దగ్గర్లోని కేంద్రాలకు వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాల సేవా భవనాలు ప్రారంభం

ప్రజా ప్రయోజనాల సేవా భవనాలను ప్రారంభించిన పూతలపట్టు ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పూతలపట్టు: ఇటీవల పూతలపట్టు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రజా ప్రయోజనాల సేవ భవనాలు ను ఆదివారం పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ప్రారంభించారు. పూతలపట్టు జాతీయ రహదారికి ఆనుకొనిఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నపూర్ణ ఆట స్థలానికి ఆనుకొని ఉన్న స్థలంలో పంచాయతీ సముదాయం కొరకుఆయన శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్ నిధుల నుండి 35 లక్ష రూపాయలు రావడం జరిగిందని తెలియజేశారు. సంవత్సర క్రితం నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని అనంతరం సచివాలయం టు భవనాన్ని పంచాయతీ సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. బజార్ వీధి సంత గేటు ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో 50 లక్షలతో నిర్మించిన పంచాయతీ సముదాయము 15 రూములు ను ప్రారంభించారు. సుమారు 50 లక్షల భయంతో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన విభవనం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దొరబాబు చౌదరి రాష్ట్ర నాయకులు యువరాజుల నాయుడు గంగారపు గోపి మాజీ కన్వీనర్ చంద్రమౌళిపూతలపట్టు సింగల్ వేణు అధ్యక్షులు పూతలపట్టు సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథం, ఈసీ పల్లె సింగల్ విండో అధ్యక్షులు ఇంద్రసేన నాయుడు, బిసి నాయకులు ఏకంబరం గుంటూరు మురళి చిత్తూరు జిల్లా పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గొడుగు చింత దాము, పోటుగనుమ నాగయ్య, బూస్పెల్లి దాము, బంగారుపాలెం బంగారుపాలెం బంగారుపాలెం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురుస్వామి, మండల యంపిపి కుమారి చంద్ర వడ్డేపల్లి ఎంపీటీసీ విజయలక్ష్మి, పూతలపట్టు ఎంపీటీసీ లావణ్య, గణపతి నాయుడు, కాణిపాక బోర్డు డైరెక్టర్ నాగరాజు నాయుడు బంగారు పాల్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గురుస్వామి, నాయకుల గణపతి నాయుడు, చిరంజీవి నాయుడు, రమేష్ హిమగిరి నాయుడు ,ఎస్ రమేష్, బిజెపి మండల అధ్యక్షులు ప్రసాద్ జనసేన పార్టీ అధ్యక్షులు మనోహర్, టిడిపి మునిరాజ్, పూతలపట్టు సర్పంచ్ మా శిలామణి సచివాలయ సిబ్బంది నవీన్ ,ఆయేషా, పూజ ,మౌనిక ,విజయ్, శేషాద్రి ,హరి ,ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ మధుసూదన్ రెడ్డి, నాయకులు చిరంజీవి నాయుడు, పూతలపట్టు పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి , గ్రంథాలయ అధికారి రవీంద్రబాబు, జిల్లా గ్రంథాలయ శాఖ అధికారులు ఎస్ఎస్ శర్మ, తులసి నాయక్, చంద్రశేఖర్ నాయక్, పూతలపట్టు విజయ్, గోపి ,సిబ్బంది జ్యోతి ప్రసాద్, జయరాం, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుడిపాల పీహెచ్‌సీలో పల్స్ పోలియో

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య మేడం గారి ఆధ్వర్యంలో పల్స్ పోలియో 2025 కార్యక్రమం (నిండు జీవితానికి రెండు చుక్కలు) ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈసారి గుడిపాల పీహెచ్‌సీ పరిధిలో 3092 మంది పిల్లలు లక్ష్యంగా నిర్ణయించగా, వారిలో 3018 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 98 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగింది. అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్ర మహేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల సూర్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్ విజయ, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఎంఎల్హెచ్‌పి అనిత, స్టాఫ్ నర్స్ పవిత్ర, ఎఫ్ఎన్ఓ కారుణ్య తదితరులు పాల్గొని సేవలు అందించారు. అదేవిధంగా గుడిపాల, పిల్లారి కుప్పం, చిత్తపార, బండపల్లి, బసవపల్లి, వసంతపురం గ్రామాలలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, డాక్టర్ చంద్ర మహేష్ మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాలసూర్యనారాయణ పర్యటించి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించారు.

విజయవంతంగా పోలియో చుక్కల కార్యక్రమం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం లో బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య సిబ్బంది మరియు డాక్టర్ విజయ చందర్,డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ పద్మావతి,డాక్టర్ శాలిని ల ఆధ్వర్యంలో ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు చుక్కలు వేయడం జరిగినది. ఈ పోలియో చుక్కల కార్యక్రమానికి మంచి స్పందన వచ్చినట్లు ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పదవీ విరమణ చెందిన ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యాయుడు గురు రాజారావు అన్నారు. కార్వేటినగరం విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం వారి భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు గురు రాజారావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యమత్యంగా ఉండి పోరాటానికి సిద్ధం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల హక్కులను భంగం కలిగించే విధంగా ఉందన్నారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఉమాపతి రెడ్డిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల కార్యదర్శి చెంగమ్మ కోశాధికారి విజయకుమార్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

కోడిపందాలు ఆడుతూ పట్టుబడిన జూదరులు

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల పంచాయతీ, కక్కనూరు గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో కోడిపందాలు ఆడుతూ ఉన్నటువంటి ఏడు మందిని పోలీసు వారు శనివారం రాత్రి అదుపులోకి తీసుకోవడం జరిగినది .వీరి వద్ద నుండి రెండు కోళ్లను 18 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. పక్కా సమాచారంతో కోడిపందాలు ఆడుతున్న ప్రదేశానికి పలమనేరు రూలర్ సీఐ పరశురాముడు,బైరెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ చందన ప్రియ, సిబ్బందితో వెళ్లి చాకచక్యంగా పట్టుకోవడం జరిగినది,ఇంకా కొంతమంది పారిపోయినట్లు వారిని కూడా గుర్తించి అదుపులోకి తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ చందన ప్రియా తెలియజేశారు,ఈ దాడిలో పాల్గొన్నటువంటి తమ సిబ్బందికి సర్కిల్ ఇన్స్పెక్టర్ పరశురాముడు అభినందనలు తెలియజేశారు.

రెవెన్యూ క్రీడా పోటీల్లో కార్వేటినగరం ఉద్యోగి సత్తా

విశాలాంధ్ర - కార్వేటినగరం : చిత్తూరు జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో కార్వేటినగరం తాసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు ప్రతిభ కనబరిచారు ఈ మేరకు చిత్తూరు రెవెన్యూ భవనంలో ఆదివారం నిర్వహించిన చెస్ పోటీల్లో తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ శివ గణేష్ ప్రతిభ కనపరచడంతో తాసిల్దార్ కే నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి.

విశాలాంధ్ర - చంద్రగిరి: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వేడుకలను చంద్రగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద భారీ కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పుత్తూరు: రాష్ట్రీయ సేవ సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. వెంకటరత్నం ఆదేశానుసారం, పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు సూచన - సలహాల మేరకు పుత్తూరు స్థానిక సెయింట్ జాన్ లూథరన్ చర్చిలో రాస్ మహిళా పొదుపు సంఘాల సభ్యుల నడుమ అత్యంత కోలాహలంగా కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాదర్ జాకోబ్ , చర్చ్ ఫాదర్ లూథర్ విచ్చేశారు. ఫాదర్ జాకోబ్ మాట్లాడుతూ శాంతి,కరుణ, దయ, ఓర్పు ,ఆప్యాయత, అనురాగాలు, పెద్దలను గౌరవించడమే జీసస్ శాంతి సందేశమని , కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా ప్రపంచం మొత్తం మీద ఘనంగా జరుపుకునే పెద్ద పండుగ అన్నారు. రాస్ చేస్తున్న అనేక సంక్షేమ అభివ ృద్ధి కార్యక్రమాలు గర్వించదగినవి అని కొనియాడారు. తదుపరి ముగింపు నందు అన్ని రకాల తినుబండారాలను అందరికీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది వేదాచలం, బాలకృష?, ప్రకాష్,శేఖర్, మణి,ఏకాంబరం, ఉష , కనకవల్లి ,జయలక్ష్మి, ధనలక్ష్మి, మీనా, రేవతి, భారతి, మునిరత్నమ్మ, సుజన, స్వాతి, శరవనన్, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగుంటలో ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -చిట్టమూరు : రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమం అందించిన ప్రజా నాయకుడు జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని చిట్ట మూరు వైసిపి మండల అధ్యక్షులు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మండలం కేంద్రంలోని కొత్తగుంట సర్కిల్ లోని డా.వైయస్సార్ విగ్రహం వద్ద ఆదివారం సన్నా రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువత అధ్యక్షులు మాచిరెడ్డి సుధీర్ రెడ్డి,కామిరెడ్డి రమేష్ రెడ్డి,బీవీ రమణయ్య,అనీల్ రెడ్డి,లోకేష్ రెడ్డి, కలుగుర్తిపాడు నరేష్,వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో డిఆర్డిఓ డైరెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని భారత డిఆర్డిఓ సెక్రటరీ, స్ట్రాటజిక్ మెటీరియల్ పాలసీ (బ్రహ్మోస్) జనరల్ డైరెక్టర్ జైతీర్థ ఆర్. జోషి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ డిప్యూటీ ఈఓ హరేంద్రనాథ్, ఎఈఓ దేవరాజులు, ఏవీఎస్ఓ రాధాక ృష?మూర్తి, సూపరింటెండెంట్లు ముని చంగల్రాయులు, సురేష్, రమేష్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, చలపతి, సుబ్బరాయుడు, సుభాస్కర్ నాయుడు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి వస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు.

అగ్ర నేతలు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-కోట: ఎన్నికల ప్రచారంలో గూడూరు ను నెల్లూరు జిల్లాలో విలీనం చేస్తామని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిలుపుకోవాలని వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కోటలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో గూడూరు ను విలీనం చేయాలి లేదా గూడూరు జిల్లాగా చేయాలని జరుగుతున్న జే ఏ సి ఉద్యమంలో అన్ని పార్టీలతో కలిసి గూడూరు శాసనసభ్యులు పాసిం సునీల్ కుమార్ ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, చెంచు రాఘవరెడ్డి దువ్వూరు రమణారెడ్డి,పాదర్తి రాధాక ృష?రెడ్డి, చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి,సునీల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పల శేషయ్య మహిళా అధ్యక్షురాలు షేక్ రేష్మ,ఇన్నమాల వెంకటాద్రి, సుధా రెడ్డి,పుట్టా నారాయణ, షేక్ మోయిన్ భాష, పాములూరు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం: పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర-పాకాల: ఆంధ్ర రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పాకాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డి కి కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి పిల్లలకు సుధారెడ్డి. పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పిచ్చాటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం వైయస్సార్సీపి మండల కన్వీనర్ కె.వి చలపతి రాజు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూక తోటి రాజేష్ హాజరయ్యారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళిఅర్పించారు. నూక తోటి రాజేష్ పాల్గొని నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఏపీ సర్వే ఉద్యోగుల సంఘం జిల్లా యూనిట్‌లో మునిశేఖర్ యాదవ్‌కు బాధ్యత

తిరుపతి జిల్లా యూనిట్ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక

విశాలాంధ్ర-పిచ్చాటూరు: ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం తిరుపతి జిల్లా యూనిట్‌కు ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో పిచ్చాటూరు వివిఎస్‌కు చెందిన జీ.మునిశేఖర్ యాదవ్ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. తిరుపతి లో ఆదివారం నిర్వహించిన ఈ ఎన్నికల్లో జిల్లా యూనిట్‌కు సంబంధించిన వివిధ పదవులకు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా మునిశేఖర్ యాదవ్‌ను ఎగ్జిక్యూటివ్ మెంబర్ 5గా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. సర్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంఘ బలోపేతం దిశగా కొత్తగా ఏర్పడిన జిల్లా యూనిట్ కార్యవర్గం పనిచేస్తుందని ఎన్నికల ఫలితాల ప్రకటనలో పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన మునిశేఖర్ యాదవ్‌కు సర్వే ఉద్యోగులు, పిచ్చాటూరు మండల అధికారులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -ఓజీలి: మండల కేంద్రమైన ఓజిలి పాత పంచాయతీ కార్యాలయం ఆవరణములో ఆదివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాదర్తి హరినాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు, ఆయన ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం భారీ కేకును కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరుణా రెడ్డి ,వైసీపీ నాయకులు దేశ రెడ్డి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ సురేష్ రెడ్డి, కొండూరు వెంకట సుబ్బరాజు, ప్రసాద్, కొండూరు దామోదర్ రాజు, షేక్ ఖాదర్ బాషా,, పృట్టా ప ృద్వి మాచవరం మధు రెడ్డి, ప్రవీణ పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజవంతం: డాక్టర్ సుమంత్

విశాలాంధ్ర-యర్రావారిపాలెం: మండలం నెరబైలు పి హెచ్ సి పరిధి లో డాక్టర్ సుమంత్ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమంత్, డాక్టర్ ఆశ్రిత సంయుక్తంగా మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలను వేసే కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండలప్రధానకార్యదర్శి మహేష్ నాయుడు, కేశవులునాయుడు, మురళిమోహన్, గోపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-యర్రావారిపాలెం: యర్రావారిపాలెం మండల వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక నాయకులు గ్రామస్తులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పార్టీ నేతలతో కలిసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జగనన్న అభిమానులు, మండల అధ్యక్షులు,జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జెగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో నూకతోటి రాజేష్

విశాలాంధ్ర-సత్యవేడు: వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నూక తోటి రాజేష్ మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ పార్టీ ఎప్పుడు కూడా పేదల పార్టీ అన్నారు. వైయస్ఆర్ హయాంలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జగన్ జ ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఏపీఎం బాలాజీ రెడ్డి,బిరేంద్ర వర్మ, బుజ్జిరెడ్డి, బెల్ట్ రమేష్, వైస్ ఎంపీపీ శరవన, సోమశేఖర్, పెద్దిరెడ్డి వంశి రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, పునీత్ కుమార్, ఎంపీ రవి, ఎంపీటీసీ బాలయ్య, పలని, పామంజి రాజేష్ జోసఫ్, మాణిక్యం, రాబర్ట్, వెంకటేశులు పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.